## క్లుప్తంగా

### ఈ-క్రాప్‌తో రైతులకు లాభం

గూడూరురూరల్: రైతులు తాము సాగు చేస్తున్న పంటలకు ఈ-క్రాప్ చేయించుకుంటే ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో లాభం చేకూరుతుందని ఏఓ రమేష్ తెలిపారు. చెన్నూరు వద్ద సాగు అవుతున్న వరిని ఆయన గురువారం పరిశీలించి, తెగుళ్ల నివారణకు సంబంధించి, పలు సలహాలను సూచనలు చేశారు. అనంతరం ఈ-క్రాప్ నమోదును పరిశీలించారు. వ్యవసాయసహాయకురాలు శ్రీవిద్య ఉన్నారు.

### చురుగ్గా కులగణన



కులగణన సర్వే చేస్తున్న సిబ్బంది

చిల్లకూరు: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన కార్యక్రమంగా చురుగ్గా కొనసాగుతుంది. గురువారం చిల్లకూరు మండలంలోని ఉడతావారిపాళెంలో కులగణన సర్వే చేశారు. గడువులోపు పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నట్లు ఎంపీడీఓ వెంకటసూర్యసాయి తెలిపారు.

### విద్యార్థుల భవితకు బంగారు బాట



విద్యార్థులతో ప్రజాప్రతినిధులు

సైదాపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తున్నారని వైస్ ఎంపీపీ భాస్కర్ అన్నారు. మండలంలోని ఊటుకూరు ఉన్నత పాఠశాలలో గురువారం ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేస్తోందని తెలిపారు.

### రైతు బజార్ నూతన కమిటీ



రైతు బజార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు

గూడూరురూరల్: పట్టణంలోని రైతుబజార్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి గురువారం ఎన్నిక నిర్వహించారు. రైతుబజార్‌లో ఎం శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా జోగి శివకుమార్, కార్యదర్శిగా ఎం శ్రీనివాసులు, సహాయ కార్యదర్శిగా కే సుధాకర్, కోశాధికారిగా పీ ప్రమీలా, మరో 14 మందిని సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

### సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



మాట్లాడుతున్న శాస్త్రవేత్త గోవిందరాజులు

వెంకటగిరిరూరల్: వేరుశనగ పంట సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బీ గోవిందరాజులు సూచించారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం నూనె గింజల ప్రదర్శన నిర్వహించారు. పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ సాగులో నూతన వంగడం టీసీజీఎస్-1694 మేలైన రకమన్నారు. పంట సాగులో విత్తన శుద్ధి, ఎరువుల యాజమాన్యంలో సింగిల్ సూపర్ పాస్ఫేట్ వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ నాగార్జునసాగర్, శ్రీనివాసన్ సేవా సంస్థ సిబ్బంది జయసింగ్, సతీష్, అలేఖ్య, కేశవ, శాస్త్రవేత్తలు నాగార్జునరెడ్డి, విజయశ్రీ, తిరుపాల్, రాజీవన తదితరులు పాల్గొన్నారు.

### అర్బన్ సీఐగా శ్రీనివాసులురెడ్డి

నాయుడుపేట: స్థానిక అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా శ్రీనివాసులురెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న నరసింహారావు బదిలీపై వెళ్లడంతో ఈయన ఇక్కడికి వచ్చారు. అనంతరం శ్రీనివాసులురెడ్డి డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డిని కలిశారు.

### అభివృద్ధి పనులు ప్రారంభం

సూళ్లూరుపేట: పట్టణంలోని కచ్చేరివీధిలో సుమారు రూ.కోటితో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గురువారం నుంచి కచ్చేరివీధిలోని వేపచెట్టు సెంటర్ నుంచి పనులను ప్రారంభించారు. వేపచెట్టు సెంటర్ నుంచి కూరగాయల మార్కెట్ మీదుగా జీఎన్‌టీ రోడ్డును కలుపుతూ రెండువైపులా డ్రైనేజీ కాలువలు, సిమెంట్ రోడ్డు వేయడానికి పనులు ప్రారంభించారు.

### పాఠశాలల ముస్తాబు



సైదాపురం: రిపబ్లిక్‌డేని పురస్కరించుకుని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలను సిబ్బంది ముస్తాబు చేస్తున్నారు. గురువారం కార్యాలయాల వద్ద మూడు రంగులు పేపర్లను అంటిస్తున్నారు.

**ప్రభుత్వ కార్యాలయాలు..**

వెంకటగిరిరూరల్: గణతంత్ర్య వేడుకలు పురస్కరించుకుని మండలంలోని 9వ బెటాలియన్, పట్టణంలోని మున్సిపల్, మండల పరిషత్, తహసీల్దార్, పోలీసుస్టేషన్, గ్రామ, వార్డు సచివాలయాలతోపాటు ప్రభుత్వం, ప్రైవేటు పాఠశాలలు ముస్తాబవుతున్నాయి.

# సామాన్యుడి చేతిలో వజ్రాయుధం ఓటు



చిల్లకూరు: తహసీల్దార్ నుంచి బహుమతి అందుకుంటున్న మహిళ

చిల్లకూరు: ఓటుహక్కు సామాన్యుడి చేతిలో వజ్రాయుధం లాంటిదని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో గురువారం జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని సీనియర్ ఓటర్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సీనియర్ ఓటర్లను సత్కరించామన్నారు. అనంతరం మహిళలకు రంగ వల్లుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీటీ మస్తానయ్య, ఆర్‌ఐ రమ్యస్వాతి పాల్గొన్నారు.

**నిర్భయంగా ఓటు వేయండి**

సైదాపురం: ఒత్తిళ్లకులోను కాకుండా నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని సైదాపురం, చాగణం, అనంతమడుగు గ్రామ చివాలయంలో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

**ఘనంగా ఓటర్ల దినోత్సవం**

ఓజిలి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్లను రెవెన్యూ అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివరామసుబ్బయ్య, డీటీ మధుసూదన్‌రాజు పాల్గొన్నారు.

**తడలో..**

తడ: మండలంలోని తడకండ్రిగ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పంచాయతీలోని సీనియర్ ఓటరుతోపాటు కొత్తగా ఓటుహక్కు పొందిన సూళ్లూరు ప్రియాంకను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ టీ జయప్రద, వైఎస్సార్‌సీపీ నాయకులు టీ శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**రెవెన్యూ కార్యాలయంలో**

పెళ్లకూరు: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఓటర్ల దినోత్సవ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది కలిసి ప్రతిజ్ఞ చేశారు. గ్రామానికి చెందిన సీనియర్ ఓటర్లును సన్మానించారు. ముగ్గులు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంపీపీ శేఖర్‌రెడ్డి తహసీల్దార్ రామయ్య, ఆర్‌ఐ సంతోషిణి, ఏఎస్‌ఓ మోహన్ పాల్గొన్నారు.

**డీవీ సత్రంలో..**

దొరవారిసత్రం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటజన్లను తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. సర్వేయర్ రామరావు, ఆర్‌ఐ ప్రవీణ్‌రాయల్ పాల్గొన్నారు.

**సూళ్లూరుపేటలో..**

సూళ్లూరుపేట రూరల్: స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద జాతీయ ఓటర్లు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఓటుహక్కుపై ప్రతిజ్ఞ చేశారు. సీనియర్ ఓటర్లను ఘనంగా సత్కరించారు. తహసీల్దార్ రవికుమార్, కమిషనర్ నరేంద్ర పాల్గొన్నారు.

**సీనియర్ సిటిజన్లకు సత్కారం**

వాకాడు: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సీనియర్ సిటిజన్లను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన స్థానిక గురుకుల కళాశాలలో విద్యార్థులకు వ్యాస



నాయుడుపేట: సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న అధికారులు

రచన, రంగవల్లులు, పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. గ్రామంలో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరసింహరావు, ప్రిన్సిపల్ రామాంజనేయ ఆచార్యులు పాల్గొన్నారు.

**ఓటు ప్రతి పౌరుడి హక్కు**

దక్కిలి: ఓటు హక్కు ప్రతి పౌరుడి హక్కు అని తహసీల్దార్ రమేష్‌బాబు తెలిపారు. గురువారం రెవెన్యూ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్స వం సందర్భంగా సీనియర్ ఓటర్లకు శాలువ కప్పి సన్మానించారు. అనంతరం ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రసన్నకుమారి, ఎంఈఓ వెంకటేశ్వర్లు, డీటీలు హరికృష్ణ, ప్రసన్న పాల్గొన్నారు.

**నాయుడుపేటలో ర్యాలీ**

నాయుడుపేట: స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు ఓటరు దినోత్సవ ర్యాలీ చేశారు. ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అనంతరం సీనియర్ ఓటర్ల ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేంద్ర, ప్రిన్సిపల్ గురవయ్య, ఎంఈఓ మునిరత్నం పాల్గొన్నారు.



తడ: ఓటర్లను సన్మానిస్తున్న సర్పంచ్



సైదాపురం: సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న అధికారులు



దొరవారిసత్రం: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది



దొరవారి సత్రం: విజేతలకు బహుమతులు అందజేస్తున్న అధికారులు



పెళ్లకూరులో సీనియర్ ఓటర్లకు సన్మానం



సూళ్లూరుపేటలో..



దక్కిలి: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



వాకాడు: సీనియర్ ఓటర్లను సత్కరిస్తున్న అధికారులు

### 29న రాపూరులో గంధోత్సవం

రాపూరు: మండలకేంద్రంలోని నూర్‌షావల్లి, మహమ్మద్ మహమ్మదుల్ హాసేని చిష్టవల్ ఖాదరీ రహమతుల్లా గంధోత్సవం ఈ నెల 29వ తేదీ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆరోజు రాత్రి ముత్తవల్లి ఇంటి నుంచి గంధం ఊరేగింపుగా బయలుదేరి దర్గా వద్దకు చేరుకుంటుందన్నారు. కడప దర్గా గురువులతో గంధం చదివింపులుచేసి,భక్తులకు పంపిణీ చేస్తామని తెలిపారు.

### వీఎస్ఎస్ నూతన కమిటీ

వెంకటగిరిరూరల్: మండలంలోని గొట్లగుంట వన సంరక్షణ సమితి(వీఎస్ఎస్) నూతన కమిటీ ఎన్నిక గురువారం వెంకటగిరిలో నిర్వహించారు. వీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు బీ భాస్కర్, ప్రధాన కార్యదర్శి పీ బాలకృష్ణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. చైర్మన్‌గా పీ సుబ్రమణ్యం, వైస్ చైర్మన్ గంగమ్మ, మరో 8 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. వీరిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో కోటేశ్వరరావు, గార్డు రహింతుల్లా తదితరులు పాల్గొన్నారు.

### కండలేరులో 12.241 టీఎంసీల నీరు

రాపూరు:కండలేరు జలాశయంలో గురువారం నాటికి 12.241 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగ కాలువకు 160 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ కాలువకు 210 క్యూసెక్కుల నీరు నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

### కారిజాతలో ఎన్ఎస్ఎస్ క్యాంప్

సూళ్లూరుపేట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తడ మండలం కారిజాత గ్రామంలో గురువారం ప్రత్యేక క్యాంప్ నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ పీ విక్టోరియా రాణి, సర్పంచ్ డీ సునీల్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బీ శ్రీనివాసులు, అధ్యాపకులు, గ్రామపెద్దలు కలిసి క్యాంప్‌ను ప్రారంభించారు. విద్యార్థులు గ్రామంలో వీదులు, ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్ర ఆవరణలో శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 31వ తేదీ వరకు నిర్వహిస్తామని ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాసులు తెలిపారు.

### 'అండర్‌పాస్' ఏర్పాటు చేయాలి



రహదారిపై నిరసన చేస్తున్న నేతలు, ప్రజలు

పెళ్లకూరు: నాయుడు పేట-పూతలపట్టు జాతీయ రహదారిలో గుర్రప్పతోట గ్రామం వద్ద అండర్‌పాస్ ఏర్పాటు చేయాలని 12 గ్రామాల నేతలతో కలిసి గురువారం ఎన్‌డీసీసీబీ చైర్మన్ కే సత్యనారాయణరెడ్డి నిరసనలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ గుర్రప్పతోట మీదుగా కప్పగుంటకండ్రిగ, పాలచ్చూరు, దిరసనమాల, పెరుమాళ్లపల్లె, అనకవోలు, జంగాలపల్లె, తదితర గ్రామాల ప్రజలకు రోడ్డు దాటుకోవాలంటే ఇబ్బందుల తప్పవని చెప్పారు. నిరసనలతో రహదారికి ఇరువైపులా వాహనాలు భారీగా స్తంభించాయి. ఈకార్యక్రమంలో ఎంపీపీ శేఖర్‌రెడ్డి, సర్పంచ్ పీ అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు మల్లికార్జున్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రఘునాయుడు, సుధాకర్‌నాయుడు, ఏడుకొండలు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌కే ప్రజల ఆశీర్వాదం



మాట్లాడుతున్న మేరిగ మురళీధర్

కోట: రాష్ట్రంలో పేదల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని, అందుకే ప్రజలు ఈ సారి ఎన్నికల్లో ఆయన్నే ఆశీర్వదించనున్నారని ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరిగ మురళీధర్ అన్నారు. కోట మండలం అల్లంపాడులోని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి నివాసంలో గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేరిగ మురళీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు నాయకులకు ఘనస్వాగతం లభించింది. అభిమానులు గజపూలమాలతో సత్కరించారు. అనంతరం మేరిగ మురళీధర్ మాట్లాడుతూ తాను సేవ చేసుంటేనే తనని మళ్లీ ఆశీర్వదించాలని అడగలిగే దమ్ము, ధైర్యం ఉన్న ఏకైక నాయకుడు దేశంలో ఎవరైనా ఉన్నారంటే.. జగన్‌మోహన్‌రెడ్డి ఒకరు మాత్రమే అన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందాయన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి గుణం, సంకల్పబలం గొప్పవన్నారు. నమ్మక ద్రోహులకు గూడూరు ప్రజలు ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని కోరారు. పేదవాడైన పాశం సునీల్‌ను జగనన్న అండదండలతో సీటిచ్చి గెలిపించి, ఎమ్మెల్యేని చేస్తే ప్రజల్ని మోసం చేసి చంద్రబాబు పంచన చేరారన్నారు. పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీన కోటలో జరగనున్న సామాజిక సాధికారబస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం వంజివాకలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తరువాత గ్రామంలో మేరిగ మురళీధర్ చేతుల మీదుగా వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎన్ వినోద్‌కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ సంపత్‌కుమార్‌రెడ్డి, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ రమణయ్య, సర్పంచ్ ఈశ్వరరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు మొబీన్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ప్రసాద్‌గౌడ్ ,శ్రీరాంగురుస్వామి, వైస్ ఎంపీపీ శేషయ్య, డీ రమణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పీ రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సమష్టిగా పని చేద్దాం**

చిల్లకూరు: కార్యకర్తలు, నాయకులు సమష్టిగా పని చేసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని రెండో సారి ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరిగ మురళీధర్ పిలుపునిచ్చారు. మండలంలోని వరగలికి చెందిన వేమారెడ్డి కుటుంబ సభ్యులను గురువారం ఆయన కలిశారు. ఆయన మాట్లాడుతూ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఆయన వెంట ముత్యాలమ్మ ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ వీ మురళీమోహన్‌రెడ్డి, నాయకులు వీ శ్రీధర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ వై మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

### తెగుళ్లపై అప్రమత్తత అవసరం



లింగసముద్రంలో వరిసాగును పరిశీలించి ఈ-క్రాప్ నమోదు చేయిస్తున్న ఏడీఏ, ఏఓ

దక్కిలి: వరిలో తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వెంకటగిరి ఏడీఏ నాగార్జున సాగర్ తెలిపారు. మండలంలోని లింగసముద్రం, చాపలపల్లె, మిట్టపాళెం, నాగవోలు గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న వరి పంటను ఆయన వ్యవసాయశాఖ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆర్ఎన్ఆర్ 15048 రకం పొట్ట, వెన్ను దశలో ఉందన్నారు. రాత్రి సమయంలో ఉష్ణోగ్రత తక్కువగా ఉండడం, మంచు ఎక్కువగా కురుస్తుండడంతో అగ్గి తెగులు, మెడ విరుపు ఎక్కువగా ఆశించి ఉన్నట్లు గుర్తించామన్నారు. దీని నివారణకు ఎకరాకు ట్రైసైక్లోజోల్ 120 గ్రాములు లేదా ఫ్యూజిఒన్ 350 గ్రాములు, కార్బిప్ హైడ్రోక్లోరైడ్ 500 ఎంఎల్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసి. నివారించుకోవాలని తెలిపారు. అలాగే లేత పైరు దశలో ఆకుముడత తెగుళ్ల ఆశించి డంతో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరా పొలానికి పిచికారి చేసి నివారించుకోవాలని తెలిపారు. లేత పైరులో పొటాష్ ఎరువు తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు. ఏఓ విజయభారతి మాట్లాడుతూ ప్రతి రైతు ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలని తెలిపారు.

### ఆడుదాం ఆంధ్రా క్రికెట్ విజేత నెల్లిపూడి



విజేత జట్టుతో అధికారులు

గూడూరురూరల్: ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీల్లో వాకాడు మండలం నెల్లిపూడి సచివాలయం జట్టు విజయం సాధించి, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎంపీడీఓ వెంకటేశ్వరరావు తెలిపారు. గూడూరులోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో మూడు రోజులుగా జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి క్రికెట్ ఫైనల్స్‌లో వాకాడు మండలం నెల్లిపూడి సచివాలయం జట్టు, కోట మండలం కొత్తపట్నం సచివాలయం జట్టు తలపడ్డాయి. నెల్లిపూడి జట్టు విజేతగా నిలిచింది.

**అభినందన**

వాకాడు: నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన నెల్లిపూడి జట్టును ఎంపీడీఓ తోట గోపీనాథ్ తదితరులు గురువారం అభినందించారు. విజేత జట్టుకు ప్రభుత్వం రూ.35 వేలు ప్రోత్సాహక నగదు బహుమతి అందజేసిందని ఎంపీడీఓ తెలిపారు.

# మహిళల అభ్యున్నతికే వైఎస్సార్ ఆసరా



నాయుడుపేటలో ఆసరా చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య

నాయుడుపేట: మహిళల అభ్యున్నతి కోసమే వైఎస్సార్ ఆసరా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే సంజీవయ్య అన్నారు. నాయుడుపేట మండల అభివృద్ధి కార్యాలయ ప్రాంగణంలో మున్సిపల్ పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు నాలుగో విడత ఆసరా నగదుకు సంబంధించిన చెక్కును అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో 504 స్వయం సహాయక సంఘాలకుగాను 4,595 మంది సభ్యులు ఉన్నారని చెప్పారు. వారికి రూ. 3.59 కోట్ల ఆసరా నిధులు వారి ఖాతాల్లో జమ చేశారన్నారు. మహిళలు రాజకీయాల్లోనే కాదు అన్ని రంగాల్లో ముందుండాలంటే ఆర్థిక పరిపుష్టి ఎంతో అవసరమని చెప్పారు. అందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతగానో తోడ్పాటు అందిస్తున్నారన్నారు. జగనన్న ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసి, చరిత్ర పుటల్లోకి ఎక్కారన్నారు. ప్రజల ఇంటి వద్దకే పాలన తెచ్చిన చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందదన్నారు. మహిళలందరూ సమష్టిగా పని చేసి, రానున్న ఎన్నికల్లో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డికే మళ్లీ పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. మోసపూరిత మాటలతో ముందుకురాబోతున్న తోడేళ్లను ప్రజలు గమనించాలన్నారు. గతంలో హామీలు గుప్పించిన చంద్రబాబు మహిళలకు మొండి చేయి చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కే దీపిక, ఎంపీపీ ధనలక్ష్మి, చదలవాడ కుమార్, డీ రవి, షేక్ షబ్బీర్, ఆర్ సరిత, కె జయరామయ్య, పీ హరి, సీ చెంగయ్య, టీ వీరయ్య, ఎంపీటీసీ సభ్యుడు హరి, సర్పంచ్ శేఖర్, ఏ బాబు, తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్సార్ సీపీ శ్రేణులకు రాజ్యలక్ష్మి పరామర్శ



నారాయణరెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి

వెంకటగిరిరూరల్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి మండలంలోని పెట్లూరు, యాతలూరు గ్రామాల్లోని వైఎస్సార్ సీపీ అభిమానుల కుటుంబాలను గురువారం పరామర్శించారు. యాతలూరు గ్రామానికి చెందిన బీ నారాయణ నివాసం చేరుకుని, ఆయన ఆరోగ్యంపై ఆరా తీశారు. అలాగూ పెట్లూరు గ్రామానికి చెందిన పార్టీ మండల మాజీ కన్వీనర్ పీ వీరారెడ్డి మృతి చెందడంతో ఆయన ఇంటికి వెళ్లి, వీరారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేదురమల్లి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీకి అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కే శ్రీనివాసులురెడ్డి, సీ శంకర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, సదారెడ్డి, కే గురుప్రసాద్, సర్పంచ్ పెంచలమ్మ, పాపిరెడ్డి, వేణురెడ్డి, సుబ్బరాయులు, మునికృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### సొసైటీల బలోపేతానికి చేయూత



చేపపిల్లలు వదులుతున్న అధికారులు

గూడూరురూరల్: మత్స్యకార సొసైటీల సభ్యులు జీవన ప్రమాణాల పెంపునకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా చేపల పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు మత్స్యశాఖ ఏడీ రాజేష్ తెలిపారు. పట్టణంలోని పెద్దచెరువు, విందూరు చెరువుల్లో గురువారం రెండు లక్షల పిల్లలను వదిలారు. ఆయన మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో ఇప్పటికే పలు చెరువుల్లో చేప పిల్లలు వదిలామన్నారు. చేపలు పెద్దవైన తరువాత వాటిని పట్టుకుని విక్రయించుకుంటూ సొసైటీ సభ్యులు జీవన ప్రమాణాలను పెంపొందించుకోవాలన్నారు. అనంతరం తహసీల్దార్ లీలారాణి మాట్లాడుతూ మత్స్యశాఖ ద్వారా ప్రభుత్వం పేద మత్స్యకారులకు ఇలాంటి అవకాశం కల్పించడం సంతోషంగా ఉందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఇన్‌స్పెక్టర్ రఘుబాబు, సొసైటీ అధ్యక్షుడు కే శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.